తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
10 ఏప్రిల్ 2026
పేజీలు : 8
Follow :

## రైతుల సంక్షేమమే ధ్యేయంగా
# కాంగ్రెస్ ప్రభుత్వం

○ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని మద్దతు ధర పొందాలి ○ రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలుతో సరికొత్త విప్లవం ○ సన్నాలకు బోనస్, ఉచిత విద్యుత్ పథకాలు చరిత్రాత్మకం ○ ఊరూరా ధాన్యం కొనుగోళ్లతో అన్నదాతల సంబరాలు:ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 9 (జనంసాక్షి):** రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రం లోని పెండ్లిపాకల గ్రామపంచాయతీ బాబ్ల తండా లో పిఎసిఎస్, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో నల్గొండ జిల్లాను అగ్రగామిగా నిలుస్తుందన్నారు. అన్నదాతలు పండించిన ప్రతి ధాన్యం గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని రైతులు ధాన్యం అమ్మడానికి దూర ప్రాంతాలకు వెళ్లకుండా గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దని సూచించారు. గతంలో కంటే ప్రస్తుతం మంచి గిట్టుబాటు ధరను కల్పిస్తామని తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రతి గింజను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఏ గ్రేడ్ ధర 2389, బి గ్రేడ్ ధర 2369 అన్నారు.

**మిగతా 2లో**



## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

### మొక్కజొన్న కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం

**టేకులపల్లి, ఏప్రిల్ 9 (జనంసాక్షి):** బేతంపూడి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం ఒ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని టేకులపల్లి మండలంలోని బోడు గ్రామంలో గురువారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ గతంలో మండల కేంద్రం టేకులపల్లి లో మాత్రమే కొనుగోలు కేంద్రం ఉండేదని, రైతులకు రవాణా ఇబ్బందులు ఉండకూడదనే ఉద్దేశంతో బోడు గ్రామంలో కూడా ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. దళారుల పట్ల రైతులు మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యాన్ని, మొక్కజొన్నను విక్రయించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని అన్నపూర్ణ,బోడు సర్పంచ్ పోదెంస్వరూప కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్,ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్, సీఈఓ చారీ,సర్పంచులు సురేష్, కోరం హనుమంతు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, పోశాలు,రమేష్, సర్దార్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## బస్ షెల్టర్ ఒకదగ్గర.. ప్రయాణికులు ఎక్కేది ఇంకొక చోట

○ మండుటెండలో రోడ్డుపైనే ప్రయాణికుల ఎదురుచూపులు

○ మునగాల బస్ షెల్టర్ దుస్థితి



**మునగాల, ఏప్రిల్ 9 (జనంసాక్షి):** ఎండలు మండి పోతున్నాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగు తుండటంతో ఎండల తీవ్రతతో బయటకు వెళ్లాలంటేనే జనం భయపడి పోతున్నారు. అయితే, అత్యవసరంగా బయటకు వెళ్లేవారు బస్సుల కోసం మండుటెండలోనే ఎదురుచూడాల్సి వస్తోంది. బస్సులు ఆగే చోట షెల్టర్లు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వేసవిలో ఆర్టీసీ ప్రయాణికుల కోసం మునగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఉన్న బస్ షెల్టర్ ఏమాత్రం ఉపయోగపడటం లేదు. అందుబాటులో ఉండే విధంగా వీటిని నిర్మించకపోవడంతో అక్కడ బస్సులు ఆగక, ప్రయాణికులు వెళ్లక అవి దుమ్ముకొట్టుకపోయి నిరుపయోగంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు గుర్తించి ప్రజల ప్రయాణ సౌకర్యార్థం ఇరువైపులా బస్ షెల్టర్ లను నిర్మించి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

## సిద్ధమైనా తెరుచుకోని
# పంచాయతీ భవనం




### మిర్యాలగూడ నియోజకవర్గంలో వింత పరిస్థితి
### బడి గదుల్లోనే పాలన సీతయ్య తండాలో విద్యార్థుల ఇబ్బందులు




**మాడుగులపల్లి, ఏప్రిల్ 9 (జనంసాక్షి):** మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని మాడుగులపల్లి మండలం సీతయ్య తండాలో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం నిలువెత్తు సాక్ష్యంగా కనిపిస్తోంది లక్షల రూపాయల ప్రజాధనంతో సర్వాంగ సుందరంగా గ్రామ పంచాయతీ భవనం నిర్మించినా, అది ప్రారంభోత్సవానికి నోచుకోక పోవడంతో పాడుబడే స్థితికి చేరుకుంటోంది భవనం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నా, ప్రజాప్రతి నిధులు, అధికారులు ప్రారంభించడానికి మనసు ఒప్పకపోవడంతో గ్రామ పాలన ఇంకా బడి గదుల్లోనే సాగుతుండటం గమనార్హం గ్రామ పంచాయతీకి సొంత భవనం అందుబాటులో ఉన్నప్పటికీ, దానిని వినియోగంలోకి తీసుకురాక పోవడంతో ప్రస్తుతం స్థానిక ప్రభుత్వ పాఠశాల గదుల్లోనే కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు పంచాయతీకి సంబంధించిన ఫైళ్లు, బీరువాలు, కంప్యూటర్లు పాఠశాల గదుల్లోనే ఉండటంతో విద్యార్థులకు కూర్చోవడానికి కూడా స్థలం లేని పరిస్థితి నెలకొంది. బడి గదులను పంచాయతీ అవసరాలకు వాడుతుండటంతో అటు విద్యార్థుల చదువుకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. భవన నిర్మాణం పూర్తయి, రంగులు వేసి నెలలు గడుస్తున్నా ప్రారంభోత్సవం చేయడానికి నాయకుల ముహూర్తం కుదరడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు రాజకీయ కారణాలతో లేదా తమ పేరు రాదనే ఉద్దేశంతో కొందరు నాయకులు అడ్డుపడుతున్నారా? అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు భవనం సిద్ధంగా ఉన్నా వినియోగించకపోవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు పాఠశాల విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఎటువంటి రాజకీయ జాప్యం లేకుండా వెంటనే సీతయ్య తండా పంచాయతీ భవనాన్ని ప్రారంభించి, పాలనను అక్కడికి మార్చాలని, బడిగదులను విద్యార్థులకు పూర్తిస్థాయిలో కేటాయించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.





# వినియోగదారులకు ఉత్తమ సేవలను అందించాలి

**సూర్యాపేట(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని రామ లింగేశ్వర థియేటర్ రోడ్డులో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన సౌత్ ఇండియా పెయింట్స్ షో రూమ్‌ను కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రముఖులు మాట్లాడుతూ విని యోగ దారులకు ఉత్తమ సేవలను అందించి వారి మన్ననలు పొందాలని అన్నారు. వినియోగదారుల ఆదరణ, నమ్మకం పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రముఖ కంపెనీ ఏసియన్ పెయింట్స్ వారి అన్ని రకాల ఉత్పత్తులను సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజల కోసం అందుబాటులోకి తీసుకురావటం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, ప్రముఖులు మిలా మహదేవ్, సంకినేని కృష్ణారావు, పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, నిర్వాహకులు కమధన ఫిరోజ్ కుమార్, మంజుల, డాక్టర్ బాపురావు, దివ్యచరణ్ రావు, నకుల్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## రేడియం స్టిక్కర్ల విధానాన్ని రద్దు చేయాలని ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేత

**కోదాడ టౌన్ ఏప్రిల్ 09 ( జనం సాక్షి )**

రవాణా రంగంపై మోయలేని భారంగా మారినా రేడియం స్టిక్కర్ల విధానాన్ని రద్దుచేసి తమను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిని కోరారు. గురువారం కోదాడ పట్టణంలో లారీ అసోసియేషన్ నాయకులతో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెయ్యి రూపాయలు విలువ చేసే రేడియం స్టిక్కర్లను ప్రభుత్వం క్యూఆర్ కోడ్ ల పేరిట ఐదు నుంచి ఆరు వేల రూపాయలు వసూలు చేయడంతో అన్ని వాహనాల యజమానులతో పాటు ముఖ్యంగా లారీ యజమానులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. లేనిపక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ నాయకులు పైడిమర్రి వెంకటనారాయణ, యలమందల నరసయ్య,పెద్ది అంజయ్య,దొంగరి శ్రీను,గౌస్, చంద్రమౌళి,బాబా తదితరులు లారీ యజమానులు పాల్గొన్నారు.



## పూలే, అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి

### కరపత్రాన్ని ఆవిష్కరించిన సీఐ సతీష్ రెడ్డి, ఎస్ఐ సాయి ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ నాయకులు

**హాలియా, జనంసాక్షి ఏప్రిల్ 9:**




భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంగా నిర్వహించే పూలే, అంబేడ్కర్ జయంతి ఉత్సవాల గోడ పత్రికను సీఐ సతీష్ రెడ్డి, ఎస్ఐ సాయి ప్రశాంత్లు ఆవిష్కరించారు. సామాజిక న్యాయం, అందరికీ విద్య, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహనీయులు జ్యోతిరావు పూలే, డా. బి.ఆర్. అంబేడ్కర్‌ల జయంతి సందర్భంగా వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఐ సతీష్ రెడ్డి, ఎస్ఐ సాయి ప్రశాంత్‌లు, “పూలే, అంబేద్కర్ మహనీయుల స్ఫూర్తితో గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు; బెట్టింగ్ యాప్‌ల వ్యతిరేకంగా పోరాడదాం” అని నినాదం చేశారు. నేటి సమాజంలో విద్యార్థులు, యువతను బలహీనపరుస్తున్న అతి పెద్ద శత్రువు గంజాయి, డ్రగ్స్ అని తెలిపారు. డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్‌లు ప్రతి చేతిలో ఉన్నాయి. ఈ సాంకేతికతను దుర్వినియోగం చేసుకుని కొన్ని సంస్థలు బెట్టింగ్ యాప్‌ల రూపంలో యువతను తప్పుదారి పట్టిస్తున్నాయని విమర్శించారు. మొదట సరదాగా మొదలైన ఈ రెండు సమస్యలు విద్యార్థులు, యువత భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకర అలవాట్లు కావని హెచ్చరించారు. ఈ సందర్భంగా పూలే, అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో అవగాహన సదస్సులు నిర్వహించి విద్యార్థులు, యువత, ప్రజలను చైతన్యపరచాలని ఎస్ఎఫ్ఐ నాయకులు సంకల్పం తెలిపారు. 2026 ఏప్రిల్ 5 నుంచి 21 వరకు జరిగే ఈ ఉత్సవాలు జయప్రదం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల మన్ననలను పొందాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**

వినియోగదారులకు ఉత్తమ సేవలను అందించి వారి మన్ననలను పొందాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మొరిశెట్టి లక్షాధి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరామ సిమెంట్, ఐరన్ షాపును ఆయన ప్రారంభించి మాట్లాడారు. స్వశక్తితో ఎదిగేలా సొంత వ్యాపారాన్ని ప్రారంభించుకొని మరికొంత మందికి ఉపాధి కల్పించేలా ముందుకు సాగటం అభినందనీయం అన్నారు. వినియోగదారుల మన్ననలను పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిరావు, సత్యనారాయణ రావు, ప్రభాకర్ రావు, రామారావు, రాచకొండ శ్రీనివాస్, నిర్వాహకులు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం

మిల్లర్లు కూడా రైతులను గౌరవించి వారికి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో గత పది సంవత్సరాలు లక్షల కోట్ల ప్రజా సంపద కొల్లగొట్టిందని రైతు రుణమాఫీ చేయడం చేతగాక కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. బిఆర్ఎస్ నాయకులు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని దిక్కుతోచని స్థితిలో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న నాటకాలకు ప్రజలు నవ్వుకుంటున్నారని హితవు పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రైతులకు అన్ని రకాలుగా న్యాయం చేస్తామని తెలిపారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, జిల్లా మానిటరింగ్ ఆఫీసర్ శరత్ కుమార్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపిపిలు దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఎ సిరాజ్ ఖాన్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ సభ్యులు రాంబాబు నాయక్, మండల రెవెన్యూ అధికారి శ్రీనివాస్, సిఈఓ పల్లా తిరుపతిరెడ్డి, ఏఈఓ మాధురి, పెండ్లిపాకల సర్పంచ్ బోయిని శేఖర్, కొర్ర రామ్ సింగ్, మారుపాకుల సురేష్ గౌడ్, లాలు నాయక్, మధు నాయక్, బాలు నాయక్, గంధం సురేష్, సెంటర్ ఇన్చార్జ్ నరేష్, హరి, లక్ష్మణ్, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు సర్పంచులు, ఉపసర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలకు రంగం సిద్ధం

### ఎంఎజేఎఫ్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ, భీమ్ ర్యాలీకి పిలుపు



**భువనగిరి, ఏప్రిల్ 9 (జనంసాక్షి)**

భువనగిరి పట్టణంలోని ప్రిన్స్ చౌరస్తాలో మైనార్టీ జర్నలిస్టు ఫ్రంట్ (ఎంఎజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాల పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఏప్రిల్ మాసంలో జరిగే మహనీయుల జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 14న డాక్టర్ భీమ్‌రావు అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించనున్న “భీమ్ ర్యాలీ”లో పార్టీలకు అతీతంగా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల ద్వారా వారి సేవలు, పోరాటాలు తదితర విషయాలను ప్రజలకు, ముఖ్యంగా యువతకు తెలియజేసి వారి మార్గదర్శకంలో నడవాలని అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జర్నలిస్టు ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు ఎండీ సుజావుద్దీన్, గౌరవాధ్యక్షుడు డాక్టర్ షేక్ హమీద్ పాషా, గౌరవ సలహాదారుడు ఇబ్రహీం బియబాని, కార్యదర్శి సమీ అక్తర్, మైనార్టీ నాయకులు జావిద్ ఖాద్రి, మొహమ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ నాయకుడు జన్మదిన వేడుకలు

**హాలియా జనం సాక్షి ఏప్రిల్ 9**

బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు మొహమ్మద్ తౌసిఫ్ అలీ గారి జన్మదినం సందర్భంగా.. అలీనగర్ యూత్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జానీ, అంజాద్ ఖాన్, జావీద్ ఖాన్,జడల సాయి, రియాజ్,అక్రమ్, అశోక్, ఇమ్రాన్, చోటు, సందీప్ తదితరులు పాల్గొన్నారు..





# అమర్‌నాథ్ హాస్పిటల్‌లో అధునాతన వైద్య సేవలు

**సూర్యాపేట(జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో కొత్త బస్టాండ్ సమీపంలో గల అమర్‌నాథ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో అధునాతన నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని అమర్‌నాథ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను సందర్శించి డాక్టర్ అనంతుల అనూషతో కలిసి మాట్లాడారు.సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా అమర్‌నాథ్ హాస్పిటల్ లో కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు.నిర్వాహకులు అనంతుల అనూష మాట్లాడుతూ తమ హాస్పటల్ లో జనరల్ సర్జన్, న్యూరాలజీ, గైనకాలజీ వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.పేద ప్రజల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యానగర్ లోని శ్రీరామలింగేశ్వర సహిత త్రిశక్తి, అయ్యప్ప,ఆంజనేయ స్వామి దేవాలయంలో అనేక ధార్మిక,సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దేవాలయానికి సహకరించే దాతలకు, భక్తులకు తమ హాస్పిటల్ లో రాయితీ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ చైర్ పర్సన్ రేఖ జీవన్ గౌడ్, జితేందర్ రెడ్డి, డాక్టర్ జి.రాగిణి, డాక్టర్ అఖిల్, డాక్టర్ చంద్రశేఖర్, రెంటాల సతీష్ శర్మ, రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా సీఎం సహాయ నిధి



**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారంతో, పేదలకు అండగా సీఎం సహాయ నిధి ఉపయోగపడుతుందని పట్టణ 14 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలపుడి యోహాన్ అన్నారు. హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ సహకారంతో గురువారం 14వ వార్డుకు చెందిన పెద్దారపు త్రివేణి కి గత కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో ఆపరేషన్ జరిగినందున వారి కుటుంబానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయంతో తిలక్ నగర్ 14వ వార్డుకు చెందిన పెద్దారపు త్రివేణి భర్త పవన్ కుమార్ కి హుజూర్ నగర్ పట్టణం మంత్రి ఉత్తమ్ క్యాంపు కార్యాలయంలో 17,500 రూపాయల రిలీఫ్ ఫండ్ చెక్కును 14వ వార్డ్ ఇంచార్జ్ కోలపూడి యోహాన్ , 28 వార్డు కౌన్సిలర్ నందిగామ శ్రీను చేతులు మీదుగా అందించారు. ఈ సందర్భంగా యోహాన్ మాట్లాడుతూ గతంలో కంటే సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్స్ హుజూర్ నగర్ నియోజకవర్గం లో ఎక్కువ శాతం అమౌంట్ తో త్వరగా వస్తున్నాయన్నారు. అదేవిధంగా హుజూర్ నగర్ పట్టణంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దారపు రామకృష్ణ, కోళ్లపూడి డేవిడ్, దుగ్గి సైదులు, కోళ్లపూడి కాంతయ్య, లచ్చుమల్ల సైదులు, మువ్వ బాబు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**సూర్యాపేట(జనంసాక్షి):** విద్యార్థులు తాము అనుకున్న ఉన్నత లక్ష్యాలను సాధించే వరకు విశ్రమించవద్దని జయ స్కూల్ కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ అన్నారు. బుధవారం రాత్రి జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల జయ పాఠశాలలో టెన్త్ క్లాస్ స్టూడెంట్స్ కు వీడ్కోలు పలుకుతూ ఫేర్‌వెల్‌డే సెలబ్రేషన్స్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుతూ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించేలా ప్రణాళికలను రూపొందించుకొని ముందుకు సాగాలన్నారు.పరీక్షలు అంటే భయాన్ని వీడనాడాలని పేర్కొన్నారు. తమ పాఠశాల, జూనియర్ కళాశాలల విద్యార్థులు కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నట్లు తెలిపారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ఇవ్వాలి

నేరేడుచర్ల( జనంసాక్షి ) :
పిల్లలలో పోషకాహార లోపాన్ని తగ్గించడానికి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తప్పనిసరిగా ఇవ్వాలని అంగన్వాడీ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి అన్నారు. నేరేడుచర్ల అంగన్వాడీ 06 కేంద్రంలో పోషణ పక్వాడ్ లో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరు సంవత్సరాలలోపు బిడ్డ మెదడు ఎదుగుదల 90% ఉంటుంది కాబట్టి ఈ వయసులో పిల్లల ఆహారం పట్ల తల్లులు తగిన శ్రద్ధ వహించాలని, ఆరోగ్యవంతమైన తెలంగాణ దిశగా అందరూ వెళ్లాలని గర్భవతులు ,బాలింతలు మంచి పోషకాలు కలిగిన ఆహారం తీసుకున్నట్లయితే తల్లులు, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడి టీచర్ సరిత,ఆయా పద్మ, గర్భవతులు, బాలింతలు తల్లులు, తదితరులు పాల్గొన్నారు.





# కొప్పోలులో చలివేంద్రం ప్రారంభం

**బాటసారుల దాహార్తి తీర్చడమే లక్ష్యం: బిఆర్ఎస్ నాయకులు**

**ఎన్ఆర్ఐ నాగులవంచ నరసింహారావు ఆధ్వర్యంలో ఏర్పాటు**

**గుర్రంపోడు, ఏప్రిల్ 9 (జనంసాక్షి)**
ఎండలు మండిపోతున్న వేళ బాటసారుల, కూలీల దాహార్తిని తీర్చేందుకు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగులవంచ తిరుపతి రావు అన్నారు. గురువారం మండలంలోని కొప్పోలు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఎన్ఆర్ఐ అమెరికా ప్రధాన కార్యదర్శి నాగులవంచ నరసింహారావు ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుపతి రావు, నాగులవంచ పరశురామ్ రావు మాట్లాడుతూ.. వేసవి కాలంలో తీవ్ర ఉష్ణోగ్రతల వల్ల ప్రజలు అల్లాడిపోతున్నారని, అటువంటి వారికి చల్లని తాగునీరు అందించడం గొప్ప సేవ అని కొనియాడారు. పార్టీ శ్రేణులు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వజ్జ రామేశ్వరీ ధనంజయ్, సర్పంచులు మారపాక శంకర్, సింగం బాలకృష్ణ, సల్వాది సత్యవతి నగేష్, చెవ్వు రమేష్, మాజీ సర్పంచ్ సల్వాది నగేష్, ఉప సర్పంచ్ ఐతగోని వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.మరియు పార్టీ నాయకులు రామగిరి చంద్రశేఖర్ రావు, నాగులవంచ వెంకట శ్రీనివాస్ రావు, సింగం ప్రవీణ్, కామల్ల రాములు, ఐతగోని కృష్ణ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, వల్కి చంటి, కూనూరు సైదిరెడ్డి, నాగులవంచ నాగేశ్వరరావు, జక్కల సైదులు, ఐతరాజ ప్రసాద్, నీరుడు శ్రీను, ఐతరాజు నాగరాజు, పామన గుండ్ల వెంకన్న, ఉపేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, దోటి గణేష్, ఆవుల కృష్ణ, మామిడి నరేష్, ఆవుల కుమార్, బొల్లం నరేష్ తో పాటు పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# అధికారులు ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 9 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అధికారులు ప్రజాప్రతినిధులతో ఇన్చార్జ్ డిపిఓ శంకర్ నాయక్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యే బాలునాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు, వివిధ శాఖల అధికారులతో ముఖాముఖి సమావేశంలో ఎమ్మెల్యే బాలునాయక్ పాల్గొని మాట్లాడుతూ కొండమల్లేపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులు మౌలిక వసతుల కల్పన ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు ప్రజాప్రతినిధులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.గ్రామాలలో రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, తాగునీరు వంటి పనుల పురోగతిపై చర్చించి పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరా, విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల విడుదల పనుల నాణ్యతపై అధికారులకు సూచనలు చేశారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్న తీరును అధికారులను ప్రజాప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు.అధికారులు, ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో పనిచేసి ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు ప్రతిరోజు గ్రామాల్లో పర్యటించి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున రెడ్డి, మాజీ ఎంపిపి దూదిపాల రేఖా రెడ్డి, ఇంచార్జ్ ఎంపిడిఓ సుధీర్ కుమార్, మండల విద్యాధికారి నాగేశ్వరరావు ఆర్ఐ శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ డాకు నాయక్, ఏఓ జానకి రాములు, ఏఈ దేవోజి, పిఆర్ ఏఈ ఇందిర, స్థానిక సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు, వివిధ గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# స్పందన కళాశాల ఆధ్వర్యంలో 10 వ తరగతి విద్యార్థులకు సర్టిఫికెట్ కవర్లు అందజేత

**నేరేడుచర్ల (జనంసాక్షి ):** పట్టణంలోని స్పందన జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సర్టిఫికెట్ కవర్లను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చేతులు మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పరీక్షల అనంతరం వచ్చే సర్టిఫికెట్లను భద్రపరచుకోవడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈ విధంగా చేయడానికి ముందుకు వచ్చిన స్పందన కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయ కార్యక్రమాలలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, పుట్లూరి సత్యనారాయణరెడ్డి, ఎల్ శ్రీనివాసరావు కళాశాల కరస్పాండెంట్ కట్ట ప్రవీణ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి అధ్యాపకులు ఇండ్ల శ్రీధర్, ప్రభాకర్, కొప్పుల సైదిరెడ్డి, లింగారెడ్డి గురుమూర్తి, సింధు, సతీష్ నాగ ప్రసాదు, నగేష్, శ్రీనివాస చారి,గురుమూర్తి ఆంజనేయులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడండి

## నేనావత్ బాలు నాయక్..





**చింతపల్లి, ఏప్రిల్ 09(జనంసాక్షి)**
చింతపల్లి మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా వెంటనే చర్యలు చేపట్టాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు...మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖ అధికారులతో మండల పరిషత్ కార్యాలయంలో గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనపై మండల అధి కారులు , ప్రజా ప్రతినిధులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బాధ్యతలు చేపట్టిన సర్పంచులు తమ తమ గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి మౌలిక వసతులు మరియు ప్రజల అవసరాలను సమగ్రంగా గుర్తించాలని సూచించారు. పంచాయతీ ఆదాయం మరియు బడ్జెట్‌కు అనుగుణంగా గ్రామాలలో ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం వేసవి కాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లో మంచినీటి కొరత లేకుండా ముందస్తు ప్రణాళికతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్త కుండా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వారానికి ఒకసారి గ్రామ సభలు నిర్వహించి, ప్రజల సమస్యలను నేరుగా వినిపించి వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ్ రెడ్డి, ఎంపీడీఓ సుజాత, తహసీల్దార్ విజయ లక్ష్మి, ఐసిడిఎస్ సక్కు బాయ్, ఎంపీవో ఇందుజా, సర్పంచులు, అన్ని విభాగల అధికారులు ,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..



# ఉప్పల్ గ్రామంలో పర్యటించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి : భాగ్యమ్మకు ఆర్థిక భరోసా

### మల్లేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి

**గుర్రంపోడు, ఏప్రిల్ 9: (జనంసాక్షి)**
గుర్రంపోడు మండల కోప్పల్ గ్రామానికి చెందిన బొమ్మ చిన్న మల్లేష్ (45) ఇటీవల మరణించడం పట్ల బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి తీవ్రగ్ర్భాంతిని వ్యక్తం చేశారు. గురువారం ఆయన కోప్పల్ గ్రామంలో పర్యటించి, మల్లేష్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మల్లేష్ భార్య భాగ్యమ్మను మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా పాశం గోపాల్ రెడ్డి తన వంతు సహాయంగా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మల్లేష్ అకాల మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, మల్లేష్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కృష్ణ గౌడ్, కుమార్, మక్కపల్లి సర్పంచ్ శీను, బుడ్డా రెడ్డి గూడెం సర్పంచ్ మరియు పార్టీ ముఖ్య కార్యకర్తలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

## సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ



**మునగాల, ఏప్రిల్ 9(జనంసాక్షి):**
మునగాల మండల పరిధిలోని నర్సింహా పురం గ్రామపంచాయతీ కార్యాలయంలో 2026-27 ఆర్థిక సంవత్సరంలో చేపట్ట బోయే ఉపాధి హామీ పనులకు సంబంధిం చిన అవగాహన సమావేశం గురువారం గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్య నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, ఉపాధి హామీ కూలీలు మేట్లకు తగు సూచనలు చేస్తూ ఈ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, అలాగే పని చేసే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో జరిగే ఈ కార్యక్రమాన్ని జాబ్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారులు ఈ ఆర్థిక సంవత్సరంలో 125 రోజులపాటు పని దినాలు ఉపయోగించుకునే అవకాశం ఉందని, అలాగే దినసరి కూలి 307 చొప్పున పొందే అవకాశం ఉందని, అలాగే పని కోసం దరఖాస్తు చేసుకున్న. ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అవసరమైన పని దినాలు కల్పిస్తామని, ఇప్పటికే ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనుల జాబితా సిద్ధం చేశామని, రెండు మూడు రోజుల్లో పనులు ప్రారంభమవుతాయని, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క గ్రూపుకు ప్రాధాన్యత క్రమంలో పని కల్పిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ ముత్తయ్య గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు మేట్లు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**చింతపల్లి, ఏప్రిల్ 09 (జనంసాక్షి)**
రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు..మండల కేంద్రంలో పిఏసిఎస్ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం లో ధాన్యం విక్రయించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనిసూచించారు.రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర గ్రేట్ ఏ రకానికి రూ. 2389 రూపాయలు మరియు సాధారణ రకానికి :రూ.2369 మరియుసన్న ధాన్యానికి రూ.500 బోనస్ పొంది సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తాలు, తేమ, లేకుండా ధాన్యాన్ని తీసుకువచ్చి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సహకరించాలి. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య , ఎంఏఓ శ్రావణ కుమారి,ఎంపిడిఓ సుజాత ,తహసీల్దార్ విజయలక్ష్మి, ఏ ఈ ఓమౌనిక, ప్రియాంక,రైతులు పాల్గొన్నారు.

# ఐకెపి కేంద్రాలలో అమ్మితేనే రైతులకు మద్దతు ధర లభిస్తుంది: డిఆర్డిఏ పిడి వై. శేఖర్ రెడ్డి

## ఒక ఎకరానికి 80 బస్తాలు మాత్రమే కొనుగోలు చేయాలి



**కనగల్లు. ఏప్రిల్ 9 (జనంసాక్షి)**
ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఐకెపి కేంద్రాలలో నే రైతులు తమ ధాన్యాన్ని అమ్మి మద్దతు ధర పొందాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎర్రబెల్లి శేఖర్ రెడ్డి రైతులను కోరారు. మండలంలోని బుడమర్లపల్లి, ఎస్ లింగోటం గ్రామాలలో మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజా ప్రతినిధులు. రైతులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తాలు, మట్టి పేల్లలు, చెత్త లేకుండా శుద్ధి చేసిన17 శా తం లోపు ఉన్న ధాన్యాన్ని మాత్రమే తూకం వేయాలని నిర్వాహకులకు సూచన చేశారు. ఖరీఫ్ లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లు నానా రకాల కొరివిలు పెట్టి ఇటు నిర్వాహకులను రైతులను ఇబ్బందులకు గురి చేశారని అలాంటి పొరపాట్లకు మరోసారి అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా కొనుగోలు చేయాలని తెలిపారు. తూకం వేసిన లారీ లు కొనుగోలు కేంద్రం నుంచి మిల్లు వద్దకు చేరుకొని దిగుమతి ఆయన వెంటనే ట్రక్కు సీటు తెచ్చి ట్యాబు ఎంట్రీ చేయాలన్నారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు చేసేటప్పుడే తమ యొక్క పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలను కొనుగోలు నిర్వాహకులకు ఇచ్చి తమ వివరాలు సక్రమంగా ఉన్నాయా లేవా సరి చూసుకున్న తర్వాతనే తూకం వేసుకోవాలని కోరారు. ఒక ఎకరానికి 80 బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలియజేశారు. ప్రతి కేంద్రంలో 20 కిలోల తూకం బాటును అం దుబాటులో ఉంచాలని. రైతు తమ ధాన్యాన్ని తూకం వేసే క్రమంలో 20 కిలోల బాటులు కాంటాపై వేసి సరిచూసుకోవాలని పేర్కొన్నారు. తూకం వేసిన బస్తాలను కుట్టే సమయంలో ఎక్కువ వచ్చిన ధాన్యాన్ని లారీల నే పోయాలని పొరపాటున పక్కకు తరలించినట్లయితే మిల్లర్ల వద్ద తరుగు వస్తే నిర్వాహకులే బాధ్యత వహించాలని. ఏ కేంద్రంలోని అయితే ఇలాంటి పొరపాట్లు జరుగుతాయో వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కొనుగోలు కమిటీల నుంచి తొలగిస్తామని హెచ్చరించారు. ఆయా కార్య క్రమాలలో బుడమర్లపల్లి సర్పంచ్ కారింగ్ జానయ్య గౌడ్ ఎస్ లింగోటం సర్పంచ్ పోషమల్ల సురేష్, చెట్ల చెన్నారం సర్పంచ్ రావుల మల్లేష్, బాబా సాహెబ్ గూడెం సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, ఏపీఎం దాసరి మై సేశ్వరరావు, సీసీలు పి.ఇదయ్య, నబిత, ఉప సర్పంచ్ కందుల రమేష్ వార్డు సభ్యుడు కందుల ప్రవీణ్ రైతులు కందుల మారయ్య, బొడ్డుపల్లి శ్రీను, మామిడాల శివకుమార్, ఎండి అజీజ్, విబికె లు ఐకెపి నిర్వాహకులు మహిళా సంఘాల సభ్యురాలు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళ్లజోళ్ళు పంపిణీ

**చండూరు, ఏప్రిల్ 9 (జనంసాక్షి)**
మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సారధ్యంలో తన తల్లిగారి పేరు మీద స్థాపించిన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత నెలలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో పుల్లెంల గ్రామస్థులు పాల్గొని ఉచిత కంటి పరీక్షలు చేయించు కున్నారు. డాక్టర్లు కంటి సమస్యలు ఉన్న పలువురి గ్రామస్థులకు కళ్ళజోళ్ళు రాశారు వారికి నేడు పుల్లెంల గ్రామంలో కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముక్కముల వెంకన్న,కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు వడ్డగోని చంద్రశేఖర్ గౌడ్,మాజీ ఎంపీటీసీలు సీత యాదయ్య, వడ్డగోని రాఘవేందర్, కాంగ్రెస్ నాయకులు మందడి శంకర్ రెడ్డి, ఇరిగి వెంకన్న,రసాల వెంకన్న,భూతరాజు బాలరాజ్ ,బద్దుల పర్వతాలు,పోలె చంద్రయ్య, గందు కేశవులు,పాలకూరి బిక్షమయ్య,ఓర్సు వెంకన్న,కనెగోని శంకర్ గ్రామ స్థులు పాక శ్రీను,పిన్నింటి సత్తిరెడ్డి,మందడి రాంరెడ్డి,మహమ్మద్ జానీమియా,బొబ్బలి ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.





## దళిత రత్న అవార్డు గ్రహీత రుక్మారావుకు ఘన సన్మానం

**ఖమ్మం, (జనంసాక్షి) :**
దళిత రత్న అవార్డు గ్రహీత, తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు కోటపాటి రుక్మారావు రాష్ట్రస్థాయి దళిత రత్న అవార్డు అందుకోవడం సందర్భంగా ఆయనకు ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ వెల్ఫేర్ సంక్షేమ అధికారులు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైబల్ వెల్ఫేర్ సంక్షేమ అధికారులు అందరూ కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం శాలువాతో రుక్మారావును సత్కరించి అభినందనలు తెలిపారు. సమాజ సేవలో ఆయన చూపుతున్న అంకితభావం, విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం చేస్తున్న కృషి ప్రశంసనీయం అని పలువురు అభిప్రాయపడ్డారు. ఉద్యోగ సంఘ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ అవార్డు ఆయన సేవలకు తగిన గుర్తింపని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోరం ట్రెజరర్ కే. తిరుపతిరావు, వసతి గృహ సంక్షేమ అధికారులు సిహెచ్. నాగమణి, బాలాజీ, వసంత, మాధురి, పులాన్ దేవి, హనుమంతరావు, బాలు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే పేదల ముఖాల్లో చిరునవ్వులు

**- ఖమ్మం అభివృద్ధి దిశగా దూసుకెళ్తోంది - కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి**

**- 42వ డివిజన్లో ఇందిరమ్మ చీరల పంపిణీ**



**ఖమ్మం, (జనంసాక్షి) :**
ఖమ్మం నగరంలోని 42వ డివిజన్ పరిధిలోని నిజాంపేటలో గురువారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి పాల్గొని లబ్ధిదారులకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమం, మహిళల గౌరవం కోసం పలు కీలక పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని తుడిచిపెట్టేస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదని పేర్కొన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ వంటి పథకాలు మహిళల ఆత్మగౌరవాన్ని పెంచుతున్నాయని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమర్థ నాయకత్వంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగంగా కొనసాగుతోందని తెలిపారు. ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల ఆశీర్వాదంతో ఖమ్మం మరింత అభివృద్ధి చెందుతుందని, కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పాకలపాటి శేషగిరి, గౌస్, షౌకత్, నాజీమా, రమ, షహీన్, అయేషా, సమీనా తదితరులు పాల్గొన్నారు.

## బోడు లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మొక్కజొన్న కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం**



**టేకులపల్లి, ఏప్రిల్ 9 (జనంసాక్షి):**
బేతంపూడి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం & మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని టేకులపల్లి మండలంలోని బోడు గ్రామంలో గురువారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ గతంలో మండల కేంద్రం టేకులపల్లి లో మాత్రమే కొనుగోలు కేంద్రం ఉండేదని, రైతులకు రవాణా ఇబ్బందులు ఉండకూడదనే ఉద్దేశంతో బోడు గ్రామంలో కూడా ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. దళారుల పట్ల రైతులు మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యాన్ని, మొక్కజొన్నను విక్రయించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని అన్నపూర్ణ,బోడు సర్పంచ్ పోదెం స్వరూప కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్, సీఈఓ చారి,సర్పంచులు సురేష్, కోరం హనుమంత,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, పోశాలు,రమేష్, సర్దార్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన కౌన్సిలర్ నల్లమోతు శైలజ



**వైరా జనంసాక్షి :**
వైరా మున్సిపాలిటీ పరిధిలోని దిద్దుపూడి గ్రామంలోని 15 అవార్డు అంగన్వాడీ కేంద్రాన్ని కౌన్సిలర్ నల్లమోతు శైలజ సురేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పౌష్టిక పదార్థాలు సక్రమంగా అందిస్తున్నారా గర్భిణీ స్త్రీలకు చిన్నారులకు బాలామృతం పంపిణీ ఏ విధంగా జరుగుతుంది అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నల్లమోతు శైలజ సురేష్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలోని సమస్యలు పరిష్కారాన్ని కృషి చేస్తానని విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారాలు అందించాలని బాలామృతం కోడిగుడ్లు సక్రమంగా అందించాలని ఆమె సూచించారు. అనంతరం అంగన్వాడి సిబ్బంది కౌన్సిలర్ నల్లమోతు శైలజ సురేష్ దంపతులకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది మరియు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## ప్రజా స్వరాలపై కఠిన చట్టాల

# ప్రయోగం ఆందోళనకరం

**సీనియర్ జర్నలిస్ట్, ఫెడరేషన్ మాజీ జిల్లా అధ్యక్షుడు టి.ఎస్. చక్రవర్తి**



**ఖమ్మం, ఏప్రిల్ 9, (జనంసాక్షి) :**
సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావుపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్.ఐ.ఏ) ' ఉప చట్టం' కింద కేసు నమోదు చేసి, నోటీసు జారీ చేయడాన్ని సీనియర్ జర్నలిస్ట్, ఫెడరేషన్ మాజీ జిల్లా అధ్యక్షుడు టి.ఎస్. చక్రవర్తి తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై మాట్లాడే స్వరాలను కఠిన చట్టాల కత్తితో భయపెట్టే ప్రయత్నాలు ప్రజాస్వామ్యానికి శుభ సూచికలు కావని ఆయన స్పష్టం చేశారు. పేదల పక్షాన నిలబడి, హక్కుల కోసం పోరాడే నాయకులు, ఉద్యమకారులపై కేసులు, నోటీసులు, ఒత్తిడులతో బలహీనుల చేసే ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో విభేద స్వరాలు, విమర్శలు, ప్రజా చర్చలు సహజమని, వాటిని అణచివేయాలనే వైఖరి ప్రజాస్వామ్య వ్యవస్థలపైనే అనుమానాలు పెంచుతుందని అన్నారు. ప్రశ్నించే గొంతుకలను లక్ష్యంగా చేసుకోవడం సమాజానికి మేలు చేయదని వ్యాఖ్యానించారు. పోటు రంగారావు వంటి ప్రజా నాయకులపై నమోదైన కేసులను పునర్సమీక్షించి, అవసరమైతే ఉపసంహరించుకోవాలని టి.ఎస్. చక్రవర్తి డిమాండ్ చేశారు. ప్రజా ఉద్యమాలను అణచివేయడంపై దృష్టి పెట్టడం కంటే, ప్రజలు లేవనెత్తుతున్న అసలు సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని కోరారు. చట్టాలు ప్రజల రక్షణ కోసం ఉండాలి గానీ, ప్రజా స్వరాలను కట్టడి చేయడానికి ఆయుధాలుగా మారకూడదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం నేరం కాదని, ప్రజల అభిప్రాయాలు, అభ్యంతరాలు, ఆవేదనలను వినిపించే వేదికలు బలపడాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ బద్ధ హక్కులు, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, ప్రజా చర్చలకు తగిన గౌరవం లభించినప్పుడే ప్రజాస్వామ్యం బలపడుతుందని, సమాజం లోశాంతి,న్యాయం,పరస్పర గౌరవం నిలవాలంటే వ్యవస్థలు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని టి.ఎస్. చక్రవర్తి అన్నారు.

# దళిత రత్న అవార్డు గ్రహీత కోటపాటి రుక్మారావుకు అభినందనల వెల్లువ

**వరుస సన్మానాలతో ఘన సత్కారం**





**ఖమ్మం, (జనంసాక్షి) :** ఖమ్మం జిల్లా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం అధ్యక్షులు, రాష్ట్రస్థాయి దళిత రత్న అవార్డు గ్రహీత కోటపాటి రుక్మారావు కి అన్ని వర్గాల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఆయన సేవలకు గుర్తింపుగా వివిధ సంఘాలు, ప్రముఖులు వరుసగా సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఘనంగా సత్కరిస్తున్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్.ఎస్.జైపాల్, ఎస్సీ స్టడీ సర్కిల్ హానరరీ డైరెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్లు రుక్మారావును ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జెడ్.ఎస్. జైపాల్ మాట్లాడుతూ "విద్యార్థుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తూ, హాస్టల్ ఫోరం ఉద్యోగ సంఘాన్ని సమర్థవంతంగా నడిపిస్తున్న రుక్మారావు అందరికీ ఆదర్శం. దళిత రత్న అవార్డు ఆయన నిరంతర సేవలకు లభించిన గౌరవప్రదమైన గుర్తింపు" అని అన్నారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థానాలకు చేరుకుని సమాజానికి విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహ సంక్షేమ అధికారులు (హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు) రుక్మారావును మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకుంటూ, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ట్రెజరర్ తిరుపతి రావు మాట్లాడుతూ, సమాజ సేవ పట్ల అంకిత భావం, విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం కృషి, మరియు ఉద్యోగ సంఘ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న రుక్మారావు గారి సేవలు ఎంతో ప్రశంసనీయం. ఈ అవార్డు వారి కృషికి వచ్చిన న్యాయమైన గుర్తింపు మాత్రమే కాకుండా, మాకు అందరికీ ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. గురువారం మాజీ సైనిక ఉద్యోగులు కూడా రుక్మారావును ఘనంగా సన్మానించారు. ఖమ్మం నగరంలోని మమతా రోడ్డులోని ఇంటర్నేషనల్ స్పోకెన్ ఇంగ్లీష్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో మాజీ సైనిక ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.ఎం.అరుణ్, ఇండియన్ వెటర్న్స్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు హనుమంత రావు శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్.ఎం.అరుణ్ మాట్లాడుతూ, "గత 15 సంవత్సరాలుగా హాస్టల్ విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న రుక్మారావు ఉద్యోగులందరికీ మార్గదర్శకంగా నిలుస్తున్నారు" అని ప్రశంసించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పురస్కారాలు అందుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ఎన్నికైన జెడ్.ఎస్. జైపాల్ ను హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ట్రెజరర్ కే. తిరుపతిరావు, వసతి గృహ సంక్షేమ అధికారులు సిహెచ్.నాగమణి, బాలాజీ, వసంత, మాధురి, పులాన్ దేవి, హనుమంతరావు, బాలు, నరసింహారావు తదితరులతో పాటు డిగ్రీ లెక్చరర్ వడిగా రాజ్ కుమార్, జానపద కళాకారుడు మోదుగు గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు

## జిల్లా ఆసుపత్రిలో పండ్ల పంపిణీ




**భువనగిరి, ఏప్రిల్ 9 (జనంసాక్షి)**
56వ ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భువనగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షుడు నోముల తరుణ్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళపెల్లి శ్రీవాణి రవికుమార్ హాజరై రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, విద్యా రంగంలో పారదర్శకత, సమాన అవకాశాలు, నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులోకి తీసుకురావడం ఎన్ఎస్‌యూఐ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల ఫీజుల సమస్యలు, స్కాలర్‌షిప్‌లు, ఉద్యోగ అవకాశాలపై ఎన్ఎస్‌యూఐ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తోందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు నోముల కమల్, జానకిరామ్, రాకేష్, ఆకాష్, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల పతనంపై ఆందోళన

- విద్యా కమిషన్ సిఫారసులు తక్షణమే అమలు చేయాలి
- బాలల హక్కుల పరిరక్షణ వేదిక ఉమ్మడి నల్గొండ జిల్లా సమన్వయకర్త ఎర్ర శివరాజ్




**భువనగిరి, ఏప్రిల్ 9 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలు గణనీయంగా దిగజారుతున్నాయని, వాటి పటిష్టత కోసం తెలంగాణ విద్యా కమిషన్ సిఫారసులను వచ్చే విద్యా సంవత్సరం నుంచే అమలు చేయాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక ఉమ్మడి నల్లగొండ జిల్లా సమన్వయకర్త ఎర్ర శివరాజ్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల/పాఠశాల ఆవరణలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు, విద్యార్థులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత దశాబ్ద కాలంగా పాఠశాల విద్యా ప్రమాణాలు పూర్తిగా దెబ్బతిన్నాయని, పాలకుల నిర్లక్ష్యం మరియు బడ్జెట్ కేటాయింపుల్లో వివక్ష వల్ల ప్రాథమిక, ఉన్నత విద్యా రంగాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయని ఆయన విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను పరిశీలించి రూపొందించిన సిఫారసులు విద్యా రంగ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. ఆ సిఫారసులను ఆలస్యం చేయకుండా అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. అదే విధంగా, కొందరు అవగాహన రాహిత్యంతో కమిషన్ సిఫారసులపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శిస్తూ, వాటిని పూర్తిగా చదివి సమగ్ర అవగాహనతో స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు జంపాల అంజయ్య, ఆవుల వినోద్ కుమార్, ఒగ్గు క్రిస్టోఫర్, కొడారి వెంకటేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# రంగారావు పై పెట్టిన కేసు ఎత్తివేయాలి

**తిరుమలాయపాలెం, (జనంసాక్షి) :**
సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావుపై దేశద్రోహం కేసు నమోదు చేసి, ఎన్ఐఏ నోటీసులు జారీ చేయడాన్ని పార్టీ నాయకులు ఖండించారు. ఈ సందర్భంగా పిండిప్రోలు గ్రామంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాలు చేస్తున్న నాయకుడిపై కేసులు నమోదు చేయడం తగదని పేర్కొన్నారు. కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని, లేదంటే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు కమకోమటి నాగేశ్వరరావు, ఏఐపీకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు. తిరుమలాయపాలెం మాస్ లైన్ మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు. ఎడ్లపల్లి నవీన్. గోకినపల్లి సరోజిని. పులిగుజ్జు వెంకటస్వామి. బానోత్ శంకర్. పుసులూరి పుల్లయ్య. నామ వీరభద్రం. గొడుగు విజయ్. నామ అప్పారావు. తుపాకుల నాగేశ్వరరావు. పరిక పల్లి మధు. నరేష్. కొత్తపల్లి శివయ్య. బోసు. రామనబోయిన నరసయ్య. కాంపాటి రామారావు. సోమనబోయిన మలుసూరు. రవి. నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు, పిల్లలకు దుస్తుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**చింతపల్లి, ఏప్రిల్ 09(జనంసాక్షి)**
చింతపల్లి మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీసెస్ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు 5జి స్మార్ట్ ఫోన్లను, పిల్లలకు దుస్తులను ,ప్రజా ప్రతినిధులు మరియు అధికారులతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సేవలను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా అమలు చేయాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఈ స్మార్ట్ ఫోన్లను అందిస్తున్నదని తెలిపారు. ఈ ఫోన్లలో పోషణ ట్రాకర్ మరియు బాల సంజీవిని యాప్ల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పోషణ వివరాలు, సేవల అమలు స్థితిని అంగన్వాడీ టీచర్లు నేరుగా నమోదు చేయవచ్చని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలలో జరుగుతున్న ప్రతి కార్యక్రమం డిజిటల్‌గా నమోదు కావడం వల్ల పనితీరులో నాణ్యత పెరగడంతో పాటు ప్రభుత్వానికి తక్షణ సమాచారం అందుతుందని, దీని ద్వారా సేవలలో జవాబుదారీతనం మరింత మెరుగుపడుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ సక్కుభాయి, మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ్ రెడ్డి, తహసీల్దార్ విజయ లక్ష్మి, గ్రామ సర్పంచ్ కాసారపు శ్వేత శ్రీనివాస్ , అంగన్వాడి టీచర్లు , సర్పంచులు ,అధికారులు ,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణ రెడ్డి

**నేరేడుచర్ల (జనంసాక్షి ) :**
హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా నేరేడుచర్లకు చెందిన రెడ్డి మల్ల వెంకటరమణారెడ్డి ఎన్నికయ్యారు, వెంకటరమణారెడ్డి సుమారు 15 సంవత్సరాలుగా న్యాయవాది గ సేవలందిస్తూ నేరడుచర్ల ,గరిడేపల్లి ,పాలకవిడు పరిసర ప్రాంత ప్రజలకు సుపరిచితుడు, నేడు హుజూర్ నగర్ లో జరిగిన భార్ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు, ఆయన ఎన్నిక పట్ల నేరేడుచర్ల పట్టణ మండలంలోని పలువురు అభినందనలు తెలిపారు.



# మంగ్యాతండా స్కూల్లో సరస్వతి విగ్రహం ఆవిష్కరణ

### ఎస్ జీ ఎఫ్ ఆధ్వర్యంలో టై, బెల్టులు, బ్యాడ్జీలు పంపిణీ



**టేకులపల్లి,ఏప్రిల్ 9(జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం బొమ్మనపల్లి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని మంగ్యా తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం సరస్వతీదేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు. గతంలో ఈ పాఠశాలలో పనిచేసి, అకాల మరణం చెందిన టీచర్ ఉమారాణి జ్ఞాపకార్థం ఆమె భర్త కరుణాకర్ రెడ్డి మంగ్యాతండా పాఠశాలలో కృష్ణశిలతో చేసిన శ్రీసరస్వతి అమ్మ వారి విగ్రహాన్ని ఏర్పాటు చేయగా, టేకులపల్లి ఎంఈఓ జగన్, సర్పంచ్ తారా చంద్,కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్ చేతుల మీదుగా విగ్రహ ఆవిష్కరణ జరిగింది. ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్(ఎస్జీ ఎఫ్ )రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బెల్టులు, టైలు, బ్యాడ్జీలు అందజేశారు.పాఠశాల హెచ్ఎం మంగూలాల్, టీచర్ వీరన్నల సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప సర్పం చ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి కృష్ణ చైతన్య, సిఆర్పి అబ్బయ్య, ఎస్జీఎఫ్ మెంబర్ నాగభూషణం, ఎండీఎం వర్కర్ అంలీ,స్వచ్ఛ మిత్ర జ్యోతి, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దుచేసే వరకు పోరాటం కొనసాగిస్తాం

### భగత్ సింగ్,బటే కేశ్వర్ దత్ ల స్ఫూర్తితో పోరాడుదాం




**టేకులపల్లి,ఏప్రిల్ 9(జనంసాక్షి):**
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దుచేసే వరకు పోరాటం కొనసాగిస్తామని, ఏప్రిల్ 8న ప్రతిజ్ఞ దినంగా పాటించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐ ఎఫ్ టి యు)జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు టేకులపల్లి సింగరేణి కాలనీ సమీపంలో ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి, నల్ల జెండాలతో నిరసన తెలిపి కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ జీవో కాపీలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ మాట్లాడుతూ 1929 ఏప్రిల్ 8న బ్రిటిష్ పార్లమెంటులో షహిద్ భగత్ సింగ్,బట్కేశ్వర్ దత్తులు బ్రిటిష్ ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక వ్యతిరేక రెండు చట్టాలకు నిరసనగా పొగ బాంబులు వేశారని,బ్రిటిష్ సామ్రాజ్యవాదులు దేశంలో కార్మిక పోరాటాలను, ప్రజాపోరాటాలను అణిచివేసేందుకు నిర్బంధ చట్టాలను ప్రవేశపెట్టిన సందర్భంగా బాంబులను విసిరి బ్రిటిష్ వారిని గడగడలాడించారని అన్నారు.నేడు దేశంలో నరేంద్ర మోడీ సర్కార్ పిడికెడు మంది కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం,పెట్టుబడిదారుల సంపద పెంపు కోసం 50 కోట్ల మంది కార్మికుల రక్త మాంసాలను దోచి పెట్టేందుకు 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చారని విమర్శించారు.కామ్రేడ్స్ షహీద్ భగత్ సింగ్, బట్కేశ్వర్ దత్తుల స్ఫూర్తితో కార్మికవర్గం లేబర్ కోడ్ లను రద్దుచేసే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు నాయకులు ప్రభాకర్, బాలాజీ, బాలు, ప్రసాద్, సునీత, ఎర్రమ్మ,కౌసల్య, శివయ్య, మురళి,నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించండి

○ కాంట్రాక్టు కార్మిక సంఘాల జేపీసీకి మాజీ జడ్పీటీసీ మద్దతు

బూర్గంపహాడ్ ఏప్రిల్ 09 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గత కొన్ని రోజులుగా కాంట్రాక్టు కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం రిలేదీక్షలు చేపడుతున్నా ఐటీసీ యాజమాన్యం పట్టించుకోకపోవడం శోచనీయమని, కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత ఐటీసీపై ఉందని మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత కార్మిక పక్షాన నిలబడి మద్దతు తెలిపారు. గురువారం 15వ రోజుకు రిలేని రాహారదీక్షలు చేరడంతో బీఆర్ఎస్ నాయకులతో శిబిరం వద్దకు వెళ్లిన శ్రీలత కార్మికులతో కలిసి రిలేదీక్షల్లో పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 14 రోజులు పూర్తయినా ఐటీసీ యాజమాన్యం నుంచి ఎలాంటి పిలుపులేదని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటే వారిని ఐటీసీ యాజమాన్యం తక్షణమే చర్చలకు పిలవాల న్నారు. ఈ రిలేదీక్షలకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము శంకర్రెడ్డి, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, పట్టణ అధ్యక్షుడు కొనకంచి శ్రీను, యూత్ ప్రెసిడెంట్ సోమ లక్ష్మీచైతన్యరెడ్డి, కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు కుందూరు పెద్దిరెడ్డి, తాళ్లగొమ్మూరు సర్పంచ్ గుమ్మడి కృష్ణవేణి, బీఆర్ఎస్ నాయకులు చల్లకోటి పూర్ణ, వెంకటరమణ, చట్టు ఆంజనేయులు, సురేష్, శ్రీను, యారం వెంకటరెడ్డి, యక్కంటి నరేష్రెడ్డిలు కార్మికుల దీక్షకు మద్దతు పలికారు. ఈ దీక్షా శిబిరంలో కాంట్రాక్టు కార్మిక సంఘాల జేపీసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, బల్లెం నాగయ్య, ఎండీ యాకూబ్పాలతో పాటు జేపీసీ సభ్యులు పాల్గొన్నారు.






## వయోవృద్ధుల సంక్షేమానికి కృషి

### వయో వృద్ధుల సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్

బీబీనగర్ (జనంసాక్షి):

మండలంలోని వయోవృద్ధుల సంక్షేమ సంఘం అభివృద్ధితో పాటు వృద్ధుల సంరక్షణకు అనునిత్యం కృషి చేస్తానని వయోవృద్ధుల సంక్షేమ సంఘ ఆశ్రయ భవనం అధ్యక్షుడు కాసుల సత్యనారాయణ గౌడ్ అన్నారు.. బీబీనగర్ మండల కేంద్రంలో గల తెలంగాణ వయోవృద్ధుల సంక్షేమ సంఘ ఆశ్రయ భవనం మొదటి వార్షికోత్సవం ను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి ఏడాది కాలంలో కొనసాగిన కార్యక్రమాలు, గడచిన జ్ఞాపకాలను పంచుకున్నారు. అనంతరం సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ దాతలు, ప్రభుత్వ సహకారంతో వయోవృద్ధుల సంఘ ఆశ్రయ భవనం అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని, సంఘంలోని ప్రస్తుతం 112 మంది సభ్యత్వం పొంది ఉన్నారని వారందరికీ భవనంలోని మానసిక ఉల్లాసాన్ని కలిగించే విధంగా రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా క్యారమ్స్, చెస్ ,టెన్నిస్ వివిధ రకాల క్రీడలను అందుబాటులోకి తేవడంతో పాటు ప్లే గ్రౌండ్ సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వృద్ధులందరికీ వారి యొక్క చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు కుటుంబ సభ్యుల పరంగా ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనే విధంగా మనోధైర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆశ్రయ భవన నిర్మాణానికి దాతలు అందజేసిన సహకారం మరువలేనిదని భవనంలోని మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వయో వృద్ధుల సంఘం ప్రధాన కార్యదర్శి కీసర లింగారెడ్డి, ఉపాధ్యక్షులు ఎర్ర మనోహర్, సన్నీ బోయిన ప్రసాద్, సహాయ కార్యదర్శి నరసింహారెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శులు సామ మల్లారెడ్డి , ధర్మయ్య, మధుసూదన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, గోపాల్, ముత్యాలు, తిరుపతి రెడ్డి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉప కేంద్రానికి శంకుస్థాపన

బీబీనగర్ (జనంసాక్షి):



మండలంలోని గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి గురువారం గ్రామ సర్పంచ్ బింగి అలివేలుమంగ శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నిధులు 20 లక్షలతో ఉప కేంద్రం నిర్మిస్తున్నట్లు, అలాగే మహిళా సంఘం భవన నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాన సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి పంచాయతీ కార్యదర్శి నజీర్ వార్డు సభ్యులు భాష బోయిన బాల ప్రసాద్, రామిడి కుమార్ రెడ్డి, దంతూరి రాణి శ్రీనివాస్ గౌడ్, బింగి సంజయ్ కుమార్, అంకర్ల శ్రీనివాస్, బింగి లావణ్య రమేష్, దొనకొండ శ్రీరాములు...కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్దం వాసుదేవరెడ్డి, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభం

బీబీనగర్ (జనంసాక్షి):

మండలంలోని రాఘవాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం ప్రహరీ గోడ నిర్మాణ పనులను గురువారం సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సిలువేరు కవిత మహేష్, వార్డు సభ్యులు జక్కి నగేష్, దొంతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, తోర్పునూరి రవి గౌడ్, న్యాలపట్ల అజయ్ గౌడ్, రక్తని పూర్ణిమకుమార్,పొట్ట మంగమ్మ నరేందర్,గుంటిమీది విజయలక్ష్మీ రవిందర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మేకల కుమార స్వామి, మాజీ ఉపసర్పంచ్ అంబటి చంద్రయ్య పాల్గొన్నారు.





## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సన్నాహక సమావేశం

### ప్రతి ఒక్కరూ సహకరించాలి
### మధుసూదన్ రెడ్డి, తహసీల్దార్, దేవరకొండ

దేవరకొండ, ఏప్రిల్ 09(జనంసాక్షి)

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని దేవరకొండ తహసీల్దార్ కార్యాలయంలో గురువారం తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన ముందస్తు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ కరుణశ్రీ, సీఐ వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ జయంతి వేడుకలను నియోజకవర్గస్థాయిలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎలాంటి అసౌకర్యం కలగకుండా మున్సిపల్ శాఖ పర్యవేక్షిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ దళిత , ప్రజా సంఘాలు మరియు సంఘాల నాయకులు పాల్గొని వేడుకల నిర్వహణపై పలు సూచనలు చేశారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గ స్థాయిలో ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్లు నాగరాజు, పుల్యా, పరంజ్యోతి, దిలీప్, పవన్ పాల్గొని విద్యార్థి వసతి గృహాల్లో నిర్వహించబోయే కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సమీక్షా సమావేశంలో బహుజన మేధావి డాక్టర్ యేకుల రాజారావు, దేవయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు యేకుల సురేష్, అంకురి శివ, మద్దిమడుగు భిక్షపతి, కంబాల పల్లి వెంకటయ్య, ప్రసాద్, ఎర్ర అంజనేలు , పీటర్, లక్ష్మయ్య మరియు మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. జయంతి రోజున ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఘనంగా నివాళులర్పించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తహసీల్దార్ విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా పోషణ పక్షం సంబరాలు

హుజూర్ నగర్, (జనంసాక్షి):

ప్రాజెక్టు పరిధిలోని హుజూర్ నగర్ 9 వ అంగన్వాడీ సెంటర్ లో పోషణ పక్షం సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ పోషణ పక్షం కార్యక్రమానికి హుజూర్ నగర్ సెక్టర్ సూపర్వైజర్ ఎస్. సోమమ్మ పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి నెలలో పోషణ పక్షం జరుపుకుంటామని ఇప్పుడు ఎనిమిదవ పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించామన్నారు. తల్లి పాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ముఖ్యంగా ప్రసవించిన గంటలోపు ముర్రుపాల ప్రాముఖ్యతను తెలిపారు. తల్లులు పాలిచ్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు, గర్భిణీ బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.




## తల్లిపాలు బిడ్డకు బలం

### మైనంపల్లిలో తల్లిపాల వారోత్సవాలు

దేవరకొండ, ఏప్రిల్ 09(జనంసాక్షి)

అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు పట్టించాలని, అప్పుడు వచ్చే ముర్రుపాలలో బలవర్ధకమైన న్యూట్రీషియన్లు, ప్రొటీన్లు ఉంటాయని మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ తెలిపారు. గురువారం మైనంపల్లి గ్రామంలో అంగన్వాడీ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తల్లి పాలు ఇప్పించడం వలన బిడ్డకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని, భవిష్యత్తులో ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తవని అన్నారు. బిడ్డ పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలను మాత్రమే ఇవ్వాలని,ఆరు నెలల తర్వాత నుండి తల్లిపాలతో పాటుగా అనుబంధ ఆహారం ఇవ్వాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చేటువంటి బాలామృతమును ప్రతి ఒక్కరు తప్పక ఉపయోగించుకోవాలని సూచించారు , ఈసమావేశంలో పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్. ఉపాధ్యాయులు జగదీష్, అంగన్వాడీ టీచర్ కమలమ్మ, ఆయా కలమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రపంచం గర్వించే ఆవిష్కర్తలుగా ఎదగాలి

### విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వరరావు

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 9 (జనంసాక్షి):



మండలంలోని దేశ్ముఖి గ్రామంలో ఉన్న విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ట్రినెక్సియా 2026 టెక్ ఫెస్ట్ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం ఉద్యోగాలకే పరిమితం కాకుండా, ప్రపంచం గర్వించే గొప్ప ఆవిష్కర్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. సమాజ సమస్యలకు పరిష్కారాలు చూపే ఆలోచనలు కలిగి ఉండాలని, ఉన్నత లక్ష్యాలతో కృషి చేయాలని సూచించారు. టెక్ ఫెస్ట్లో భాగంగా ఐడియాథాన్, ఈ-స్పోర్ట్స్, టెక్ పల్స్, డీబగ్గింగ్ ఛాలెంజ్, బ్లిట్జ్ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీశారు. విజేతలకు రూ.25,000 నగదు బహుమతులతో పాటు మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జనంసాక్షి

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు మెమోరాండం

- ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు లో జాప్యం
- ఏర్పాటుచేసిన కేంద్రాల్లో కాటాల విషయంలో అలసత్వం పై నిరసన



**పెనుబల్లి, ఏప్రిల్ 9 (జనంసాక్షి)**
జిల్లా బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో పెనుబల్లి మండల బిఆర్ఎస్ పార్టీ గురువారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం మండలంలో దాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం విషయంలో, ప్రారంభించిన కేంద్రాల్లో దాన్యం కాటాల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై నిరసిస్తూ తహసీల్దార్ వీరభద్ర నాయక్ కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెక్కిలాలలక్ష్మణరావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అనేక అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం నాటినుండి రెండుసార్లు రైతుబంధు ఎగ్గొట్టి,బోనస్ ఎగ్గొట్టి, రైతులకు కనీసం యూరియా కూడా ఇవ్వకుండా మోసం చేస్తూ వస్తుందని,నేడు కనీసం రైతులు పండించిన వరి,మొక్కజొన్న పంటలను కొనే స్థితిలో కూడా ప్రభుత్వం లేదని ఆయన అన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అందుకు తగిన మూల్యం చెల్లించు కుంటారని అన్నారు. కొనుగోలు కేంద్రాలను మండల పరిధిలోని కొద్ది గ్రామాల్లోనే ప్రారంభించారని మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.మండల పార్టీ అధ్యక్షులు కనగాల.వెంకటరావు మాట్లాడుతూ మండల పరిధిలోని రైతాంగం గత నెల రోజుల నుండి వరి కోతల కోస్తున్నా ప్రభుత్వం,అధికార యంత్రాంగం చోద్యం చూస్తుండటం వలన రైతాంగం ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని లక్షలాది రూపాయలు నష్టపోయారని అని అన్నారు. ఇంతవరకు అనేక గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం కూడా లేదని, ప్రారంభించిన కేంద్రాల్లో దాన్యం కాటాలు వేసే పరిస్థితి లేదని, కాటాలు వేయమని ఆదేశాలు లేవని, ధాన్యాన్ని ఏ మిల్లులకు పంపించాలనేది కూడా అధికారుల నుండి సమాచారం లేకుండా కేంద్రాలను మొక్కుబడిగా ప్రారంభించారని,ఇది చేతకాని ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇకనైనా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి వెంటనే కాటాలు ప్రారంభించి మండల రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చెక్కిలాలమోహన్ రావు, కోటగిరి సుధాకర్ బాబు, మందడపు అశోక్, సర్పంచులు బాణోత్ పాప,కొంగల రాంబాబు, ఎరమల శ్రీనివాసరెడ్డి, కొప్పులరంగారావు, ఆళ్లరాంబాబు, ముత్తుంపురుషోత్తం రావు, ఏటుకూరుచిన్నబాబు, మల్లెలసతీష్,గుణగంటి లక్ష్మీనారాయణ,వేముల బాబురావు,వంగాచిన్న పండు, వేములసురేష్, కోమటిప్రసాద్, మోరం పూడిమధు, పోతురాజు కృష్ణారావు, వర్దెబోయిననాగేశ్వరరావు, ఏటుకూరు వెంకట అప్పారావు, పొట్లపల్లిశివశంకర్, పొట్లపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.







### ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించి

## ఆర్థికంగా బలోపేతం కావాలి

**పెనుబల్లి, ఏప్రిల్ 9 (జనంసాక్షి)**
రైతులు ఒకే రకమైన వరి పంట సాగుపైనే ఆధారపడకుండా ఆయిల్ ఫామ్ పలు రకాల వాణిజ్య పంటల సాగు చేపట్టి ఆర్థికంగా బలోపేతం కావాలని కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజాదేవి, మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ రైతులను కోరారు. యాసంగి సీజన్లో రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు గాను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కల్లూరు మండలంలో ఐకెపి, మెప్మా, సివిల్ సప్లై సొసైటీలు వ్యవసాయ శాఖఆధ్వర్యంలో గురువారం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను అధికారులతో కలిసి వారు ప్రారంభించారు. మండల పరిధిలోని హనుమా తండా, కిష్టయ్య బంజారా, చెన్నూరు, పెద్ద కోరుకొండి, బత్తులపల్లి, కప్పల బంధం, కల్లూరు పట్టణంలోని కాశ్మీర్ మహాదేవ క్షేత్రం తదితర ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల వద్ద జరిగిన సభలలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్, తాసిల్దార్ బ్రహ్మేశ్వర రావు, అగ్రికల్చరల్ ఆఫీసర్ మాదాబత్తుల రూప, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు తదితరులు ప్రసంగించారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంఅనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రైతు సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తుందని తెలిపారు. ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలనే లక్ష్యంతో కొనుగోలు కేంద్రాలు మండల వ్యాప్తంగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు . కొనుగోలు కేంద్రాల్లో ఏ గ్రేడ్ ధాన్యం మద్దతు ధర క్వింటాలుకు 2389రూపాయలు, కామన్ గ్రేడ్ రకానికి క్వింటాలకు రూ 2369 చొప్పున చెల్లిస్తున్నట్లు తెలిపారు . ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యతా ప్రమాణాలు పాటించి రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో మద్దతుకు అమ్ముకొని ఆర్థికంగా లాభం పొందాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ మాదాబత్తుల రూప, ఏఈఓ దీపిక, సీఈఓ చప్పిడి యాదాద్రి, ఆర్ఐ సుజాత, సర్పంచులు గుగులోతు ఉమారాణి, జీనుగు శ్రీనివాసరావు, దేవరపు నాగమణి, కౌన్సిలర్లు ఉబ్బన రాంబాబు, యాస నాగమణి శ్రీకాంత్, దాసరి సుధారాణి, భూక్య రాంబాయి, జిల్లెల్ల స్వాతి భాస్కర్ రెడ్డి, బీరవెల్లి మాధవ్, గుండ్ల పుల్లారావు, కిష్టంశెట్టి లక్ష్మి కొండలరావు, బానోత్ హాథిరాం, ధరావత్ రవికుమార్, బంతిరాం, భానోతు లక్మ, ఆయా గ్రామాల రైతులు, సొసైటీ సిబ్బంది, గ్రామ సమైక్య లు, కార్మిక సోదరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### రేగా పుట్టినరోజు సందర్భంగా సాయిబాబా ఆలయానికి బియ్యం వితరణ




**బూర్గంపహాడ్ ఏప్రిల్ 09 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక శ్రీసాయిబాబా ఆలయంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తుల అన్నదానం నిమిత్తం 25 కిలోల బియ్యం ప్యాకెట్ వితరణగా అందజేశారు. రానున్న రోజుల్లో రేగా మరిన్ని పదవులు చేపట్టాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని సాయిబాబాకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు సభ్యులు పాటి అశోక్, మండల యువజన ఉపాధ్యక్షులు ఖాదర్, పట్టణ యువజన అధ్యక్షులు భూక్యా కృష్ణ, బొబ్బిలి, దాసు, రంజిత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పున్న కైలాస్ నేతకు భద్రత కల్పించాలి

### కాంగ్రెస్ సేవాదళ్ డిమాండ్



**చండూరు, ఏప్రిల్ 9 (జనంసాక్షి)**
నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాస్ నేతకు ప్రాణహాని ఉండే అవకాశం ఉన్నందున, ఆయనకు తక్షణమే ‘2+2’ సెక్యూరిటీ కల్పించాలని కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గండూరి నరసింహ ముదిరాజ్ ప్రభుత్వాన్ని కోరారు.గురువారం నల్లగొండ జిల్లా చండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా పున్న కైలాస్ నేత కీలక పాత్ర పోషించారు. జిల్లాలో ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో ఆయన కృషి మరువలేనిది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలబడి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం క్షేత్రస్థాయిలో పోరాడుతున్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ.. ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై గళమెత్తుతున్న క్రమంలో కైలాస్ నేతకు భద్రతాపరమైన ముప్పు ఏర్పడే అవకాశం ఉంది అని ఆయన రక్షణను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతమున్న భద్రతను పెంచి, ‘2+2’ గన్‌మెన్లను కేటాయించాలని నరసింహ ముదిరాజ్ డిమాండ్ చేశారు.

## మార్చబడిన భద్రాచలం రవాణా శాఖ యూనిట్ కార్యాలయం

**భద్రాచలం ఏప్రిల్ 09 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం రెవిన్యూ డివిజన్ పరిధిలోని రవాణా శాఖ యూనిట్ కార్యాలయం (ఆర్టిఏ యూనిట్ ఆఫీస్) కూనవరం రోడ్లోని ప్రస్తుత ప్రదేశం నుండి గురువారం ఐటీడీఏ కాంప్లెక్స్ లోని జీవక బ్లాక్ మొదటి అంతస్తు (మొబైల్ కోర్టు ప్రక్కన) లోకి మార్చబడినట్లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సగం వెంకట పుల్లయ్య తెలిపారు. వాహన లెర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్ వివిధ వాహన సంబంధి కొత్తగా మార్చబడిన కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన అన్నారు. ఈ మార్పును గమనించి సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## పి.ఏ.పల్లి,గుడిపల్లి మండలాల్లో నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..!

### ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం సొసైటీ సీఈఓ మద్దిమడుగు ప్రభాకర్



**పి.ఏ.పల్లి,ఏప్రిల్ 09, (జనంసాక్షి)**
పి.ఏ.పల్లి, గుడిపల్లి మండలాల్లో నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు సొసైటీ సీఈఓ మద్దిమడుగు ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.శుక్రవారం ఉదయం పి.ఏ.పల్లి మండలం యందు,మధ్యాహ్నం గుడిపల్లి మండలం యందు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నా మని తెలియజేశారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకురావాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యానికి కల్పించిన మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు.

## పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**మాడుగులపల్లి,ఏప్రిల్ 10( జనంసాక్షి):**
మండల పరిధిలోని గంద్రవానిగూడెం, సీతయ్య తండా గ్రామాల్లో వేములపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ప్రారంభించారు వేములపల్లి పీఏసీఎస్ సి ఓ రవీందర్ రావు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా సర్పంచులు, అధికారులు మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వం కల్పించిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో గంద్రవానిగూడెం సర్పంచ్ బొబ్బలి కావ్య శ్రీనివాస్, సీతయ్య తండా సర్పంచ్ రాయరుపు ఉమారాణి వెంకన్న, మనిటరింగ్ అధికారి రజిత,ఉప సర్పంచ్ కొనతం కళావతి,మాజీ సర్పంచ్ చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి,కర్ర శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# విప్లవ యోధుడు 'చంద్ర'కు ఘన నివాళి

- మోటకొండూరులో ఎర్రజెండా నినాదం
- చంద్ర రాజేశ్వరరావు ఆశయాలే మార్గదర్శి
- మోటకొండూరులో సీపీఐ ఆధ్వర్యంలో 33వ వర్ధంతి



**మోటకొండూరు, ఏప్రిల్ 9 (జనంసాక్షి):** మోటకొండూరు మండల కేంద్రం కామ్రేడ్ రెడ్డిగట్టి శేషయ్య నగర్ లో భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమంలో మహోన్నతమైన నాయకుడు, కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 33 వర్ధంతి సభ తెలంగాణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం మాట్లాడుతూ సమాజంలో సమానత్వం న్యాయం స్థాపించాలని గొప్ప లక్ష్యంతో ఆయన జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేసిన మహా నాయకుడు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు అని వారన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీలో కీలక నాయకుడిగా ఎదిగి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారనీ, కారల్ మార్క్స్, లెనిన్ సిద్ధాంతాలు నమ్మి వారు స్వాతంత్ర ఉద్యమంలో,రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విద్యార్థి దశలోనే సమాజ మార్పు కోసం పోరాటాలు చేయాలని కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని కార్మిక రైతుల సమస్యలను దగ్గరగా ఉండి అధ్యయనం చేసి వారి హక్కుల కోసం పోరాడరని,వారు ప్రజలపై అపారమైనటువంటి ప్రేమ ఉన్న నాయకుడని ప్రజా సమస్యల పరిష్కారమే ముఖ్యమని నమ్మిన నాయకుడని ,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆయన పోషించిన పాత్ర ఎంతో ముఖ్యమైనదని అన్నారు. నైజాం పాలనలో రైతులు ఎదుర్కొన్న అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం సాగించి,భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటాలు ఉద్యమాలు చేసి భారత కమ్యూనిస్టు పార్టీని దేశవ్యాప్తంగా విస్తరణకు ఎంతో కృషి చేశారని, పార్టీ కష్ట కాలాలలో కూడా పార్టీని సమర్థవంతంగా నడిపించిన నాయకుడని సమాజంలో ఆర్థిక అసమానతను తొలగించి సమాన అవకాశాలు కల్పించాలని ,కార్మిక వర్గం శక్తివంతమైతేనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన బలంగా నమ్మేవారని, నమ్మిన సిద్ధాంతం కోసం బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఎర్రజెండా నాయకత్వంలో బ్రతికున్నంత కాలం పోరాటాలు చేసిన పోరాట యోధుడు ఆయన అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు ,పట్టణ సహాయ కార్యదర్శిలు బీరకాయల మధు,జీవిలికపల్లి పాండు, మండల కార్యవర్గ సభ్యులు బీరకాయల మల్లేష్,నాయకులు జీవిలకపల్లి నాగరాజు ,నల్లమ సంజయ్య, పేరపోయిన రాజయ్య, వంగపల్లి స్వామి, వంగపల్లి జాంగిర్, ఎత్తరి యాదగిరి ,జనగాం రాములు తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కౌన్సిలర్

### 22వ వార్డులో మోటార్ ఏర్పాటు, నీటి సమస్యకు పరిష్కారం

**భువనగిరి, ఏప్రిల్ 9 (జనంసాక్షి)**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 22వ వార్డు కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ నీటి సమస్య పరిష్కారానికి కీలక చర్యలు చేపట్టారు. ఇందిరానగర్ ? న్యూ రామ్‌నగర్ ప్రాంతాల మధ్య మోటార్ ఏర్పాటు చేసి నీటి సరఫరాను ప్రారంభించారు.
ప్రచార సమయంలో వార్డులో నెలకొన్న తాగునీటి సమస్యను గుర్తించిన కౌన్సిలర్, సమస్య పరిష్కారానికి మోటార్లు ఏర్పాటు చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు మార్చి 11న మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణికి రెండు మోటార్ల కోసం వినతిపత్రం సమర్పించారు. అనంతరం అధికారులతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేశారు.
దీని ఫలితంగా మున్సిపల్ సాధారణ నిధుల నుండి సుమారు రూ.60 వేల వ్యయంతో ఒక మోటార్‌ను ఏర్పాటు చేసి నీటి సరఫరా ప్రారంభించారు. ఈ చర్యతో వేసవి కాలంలో నీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
ఈ సందర్భంగా వార్డు ప్రజల తరపున కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్, మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ మరియు సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాలిగం శివ, సల్ల యాదగిరి, కోళ్ల ప్రవీణ్, బుషపాక సంతోష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 14వ వార్డులో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత



**హుజూర్ నగర్, (జనంసాక్షి):** పట్టణంలోని 14 వ వార్డులో మురుగు కాలువల శుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, కాలువలను నిరంతరం శుభ్రపరుస్తున్నామని ఆ వార్డ్ కౌన్సిలర్ దగ్గుపాటి కవితబాబు రావు అన్నారు. గురువారం ఈ సందర్భంగా కవితబాబురావు మాట్లాడుతూ వార్డులోని మురుగు కాలువల్లో నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకుంటూ, దోమల వ్యాప్తిని అరికడుతున్నామన్నారు. వార్డులో ఏ సమస్య ఉన్న తెలియజేస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. వార్డుల్లో శుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అలవాల నరేష్, దుగ్గి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యతోనే బడులలో నమోదు పెరుగుదల

### ఏఎంవో పెసర ప్రభాకర్‌రెడ్డి

**కారేపల్లి, ఏప్రిల్09(జనంసాక్షి) :**
ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడం ద్వారానే విద్యార్థుల ప్రవేశాల నమోదు పెరుగుతుందని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి(ఏఎంవో) పెసర ప్రభాకర్ రెడ్డి అన్నారు. కారేపల్లి మండలం ప్రాథమికొన్నత పాఠశాల తొడితలగూడెం, ప్రాథమిక పాఠశాల పంతులునాయక్‌తండా లను ఆయన సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసి బోధన అభ్యసన ప్రక్రియలను పరిశీలించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఇంటరాక్ట్ అయ్యారు. ప్రాథమిక పాఠశాలలో ప్రతిష్టాత్మకంగా అమలు పరచబడుతున్న ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈసందర్భంగా మానిటరింగ్ అధికారి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో ఫైవ్ ప్లస్ వన్ సిస్టం అమలులో ఉందన్నారు. పిల్లలలో అభ్యాసం పెరగటానికిపాఠ్యపుస్తకాలు, వర్కు బుక్కులను సమన్వయం చేస్తూ బోధనాభ్యసన ప్రక్రియలను నిర్వహించాలన్నారు. తరగతి గదులలో జరిగే నాణ్యమైన బోధన ద్వారా మాత్రమే విద్యార్థులు వారి తల్లిదండ్రులు బడుల వైపు ఆకర్షితమవుతారన్నారు. మానిటరింగ్ అధికారి వెంట సీఆర్పీ కిషోర్ బాబు ఉన్నారు.





## ఐకెపి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామెల్

**నూతనకల్ ఏప్రిల్ 9(జనంసాక్షి)**
మండల కేంద్రంలోని నూతనకల్ సంఘ బంధం పరిధిలోని ఐకెపి కేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే మందుల సామిల్ ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగం భారతదేశానికే అన్నం పెట్టే స్థాయిలో ఉన్నదని వరి ధాన్యం పండించడంలో దేశంలోనే మొదటి స్థానంలో వున్నాము అని అన్నారు ఈ ప్రభుత్వం చివరి గింజ వరకు కొంటుందని రైతాంగానికి హామీ ఇచ్చారు నూతనకల్ మండలంలో 17 వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు వివరించారు ఐకెపి కేంద్ర నిర్వాహకులు కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని వసతులు కల్పించాలని సరియైన తూకాలు నిర్వహించాలని ఆదేశించారు ఐకెపి కేంద్రాలలో అవకతవకలు జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే, ఏపీఎం వెంకటరెడ్డిని హెచ్చరించారు రైతులు వడ్ల తేమశాతం17 ఉండేటట్లు వడ్లను ఆరబెట్టాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్ తుంగతుర్తి ఏఎంసీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి తహసీల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి ఏపీఎం వెంకటరెడ్డి సంఘ బంధం సభ్యులు శ్రీలత సునీత ఏక స్వామి వెంకన్న రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## ప్రతి ధాన్యపు గింజను కొంటాం

### ఎమ్మెల్యే మందుల శామ్యూల్

**మద్దిరాల ఏప్రిల్ 9( జనంసాక్షి )**
కొనుగోలు కేంద్రంలోకి తీసుకువచ్చిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ తెలిపారు. మండల పరిధిలోని గోరంట్ల, రెడ్డిగూడెం, రామచంద్రపురం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ప్రారంభించి మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని ప్రతిపక్షాలు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని తట్టుకోలేక రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. గత ప్రభుత్వం ఏ ఒక్క కుటుంబానికి రేషన్ కార్డును అందించలేదని విమర్శించారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ళను నిర్మిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. రెండో విడతలో మరింత మందిని అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను నిర్మించనున్నట్టు తెలిపారు రైతులు గిట్టుబాటు ధర పొందాలంటే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు విక్రయించి ప్రభుత్వం అందించే ఏ గ్రేడ్ ధాన్యానికి రూ2389, బి గ్రేడ్ ధాన్యానికి 2360 రూ, మద్దతు ధర పొందాలని అన్నారు. దళారులకు తక్కువ ధరకు ధాన్యాన్ని విక్రయించి మోసపోవద్దని సూచించారు. వేసవికాలం దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా నీడ నీటి వసతి తో పాటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. ధాన్యం విక్రయించిన రైతులకు డబ్బులు సకాలంలో అందే విధంగా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సమన్వయ కమిటీ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మద్దిరాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కాల ఐలమల్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎలిమి నేటి అజయ్ కుమార్ సర్పంచ్ అంగిరేకుల రామ్మూర్తి యాదవ్ తాళ్లపల్లి కంఠం, కోడి కుమార్, సంఘని సాగర్, సురేష్, మల్లేష్, వెంకటేశ్వర్లు, భాస్కర్, ఉప్పల్ రెడ్డి, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకుల నిర్లక్ష్యంతోనే సాగునీటి ఎద్దటి

## ○ప్రజాప్రతినిధుల పక్షపాతం ను ప్రశ్నించాలి ○సీతారామ నీళ్లు సింగరేణి ఇవ్వాలి

**కారేపల్లి, ఏప్రిల్09(జనంసాక్షి) :**

పాలకుల నిర్లక్ష్యతోనే ఏజన్సీ ప్రాంతాలలో సాగునీటి ఎద్దటి వచ్చిందని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. గురువారం కారేపల్లి మండలం చీమలపాడులో సీతారామ ప్రాజెక్టు నిర్వాసితులతో సదస్సు రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు అధ్యక్షతన జరిగింది. ఈసదస్సులో బొంతు రాంబాబు మాట్లాడుతూ సింగరేణి, కామేపల్లి మండలాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురై ఏ ప్రాజెక్టు నుండి ఈ ప్రాంత రైతులకు చుక్కనీరు అందటం లేదన్నారు. ఏజన్సీ ప్రాంతాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వివక్షతకు గురి కాగా, తెలంగాణ పాలకులు సైతం వివక్షత చూపుతున్నారని విమర్శించారు. జిల్లాలో కీలకమైన పదవుల్లో ఉన్న ఉపముఖ్యమంత్రి మరియు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు పక్షపాతంతో తమ నియోజకవర్గాల అభివఅద్ధికే తప్ప గిరిజన ప్రాంతాలపై దృష్టిపెట్టటం లేదన్నారు. గిరిజన ప్రాంతాలలో గెలిచిన గిరిజన ఎమ్మెల్యేలు సైతం వారి సీట్లు



కాపాడుకోవటం, వచ్చే కమిషన్ల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. రైతు సంఘం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ సీతారామ కాలువల కింద భూమి కోల్పోతున్న నిర్వాసిత రైతులకు 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయని కారణంగా తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. మధ్య దళారీలు గిరిజన, గిరిజనేతర పేదలను మోసగిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. 5 ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉందని, ఉద్యోగాలు చేస్తున్నారని, ఏజెన్సీ ప్రాంతమని కారణాలతో పరిహారంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోయిన రైతుల సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని, రైతులు రాజకీయాలకు అతీతంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో సిఐటియు మండల కన్వీనర్ కే.నరేంద్ర, గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్, సోషల్ మీడియా కన్వీనర్ ధరావత్ వినోద్ కుమార్, సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి సూరబాక సర్వయ్య, రైతు సంఘం నాయకులు రాసబంటి పుల్లయ్య, మన్నెం బ్రహ్మయ్య, ఎర్రిపోతు భద్రయ్య, శేరు వెంకటేశ్వర్లు, రాములు, ఎస్కే చిన సైదులు, రైతులు శేరు వెంకటేశ్వర్లు, ఉమా, సైదులు, పాటి రంగయ్య, వీరన్న, గోకినపల్లి భారత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకలపై ఉక్కుపాదం

## పోటు రంగారావుపై దేశద్రోహ కేసు సిగ్గుచేటు

**కారేపల్లి, ఏప్రిల్ 09 (జనంసాక్షి) :**



పాలకులను ప్రశ్నించే గొంతుకలపై బీజేపీ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ సింగరేణి మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, ఖమ్మం డివిజన్ కార్యవర్గ సభ్యుడు గుగులోతు తేజ నాయక్ లు విమర్శించారు. గురువారం కారేపల్లిలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పై ఎన్ఐఏ దేశద్రోహం కేసు పెట్టి ఈనెల 22న విచారణకు రావాలని నోటీస్ ఇవ్వటం సిగ్గుచేటైన విషయమన్నారు. బీజేపీ తన రహస్య ఎజెండా అయిన కమ్యూనిస్టుల అణచివేత విధానాలను అమలు చేస్తుందన్నారు. రాజ్యాంగ సంస్థలను బీజేపీ తన జేబుసంస్థలుగా మార్చుకొని ప్రజల హక్కుల కోసం గొంతెత్తున్న వారిపై దేశద్రోహం కేసులు మోపుతూ నిరంకుశత్వంను ప్రదర్శిస్తుందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన అనేకమంది, మేధావులను ప్రజా నాయకులను విప్లవకారులను జర్నలిస్టులను, హత్యలను చేయించడం జైళ్లల్లో పెట్టడం బిజెపి ప్రభుత్వానికి రివాజుగా మారిందన్నారు. మోడీ ప్రభుత్వం పద్ధతిని మార్చుకోకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనకు చేయటం జరుగుతుందన్నారు. పోటు రంగారావు పై మీద మోపి విచారణకు రమ్మనే, తప్పుడు నోటీసులను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మాస్ లైన్ నాయకులు రావుల నాగేశ్వరావు, పుల్లకాని సత్తిరెడ్డి, ధరావత్ సక్రు నాయక్, భూక్య నాగరాజు, గుగులోతు లచ్చు, రాము తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్

**కారేపల్లి, ఏప్రిల్09(జనంసాక్షి) :**

కారేపల్లి మండలం భజ్యాతండా సీసీ రోడ్డు పనులను సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు గురువారం ప్రారంభించారు. ఆర్ అండ్ బీ రోడ్డు నుండి స్మశాన వాటిక వరకు సీసీ రోడ్డు మంజూరైంది. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ తోడ్పాటుతో గ్రామపంచాయతీలోని అన్ని రహదారులు సీసీగా చేస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తుల సహకారంతో శివారు గ్రామాల్లో సైడ్ డ్రైనేజీ, నిర్మాణం చేసి ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దటం జరుగుతుందన్నారు. గ్రామాభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ భూక్య మోహనరావు, జీపీ సెక్రెటరీ ధారావత్ జ్యోతి, నాయకులు అజ్మీర హేమ్లా నాయక్, అజ్మీర రవి, అజ్మీర నారాయణ, అజ్మీర సురేష్, అజ్మీర రాజేష్, అజ్మీర కిషోర్, హట్కర్ రాంబాబు, బానోత్ చందర్, అజ్మీర చిట్టిబాబు తదితతరులు పాల్గొన్నారు.



### ప్రతి దాన్యపు గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది - మునగాల తహసిల్దార్ సరిత

**మునగాల, ఏప్రిల్ 9(జనంసాక్షి):**



మునగాల మండల కేంద్రము లో కొనుగోలు కేంద్రాల్లోకి తీసుకువచ్చిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మునగాల తహసిల్దార్ సరిత అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించి ఆమె మాట్లాడారు. రైతులు గిట్టుబాటు ధర పొందాలంటే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వం అందించే ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2389, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2369 మద్దతు ధర పొందాలన్నారు. దళారులకు తక్కువ ధరకు ధాన్యాన్ని విక్రయించి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లపాటి శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ పాల్ రెడ్డి, ఉప సర్పంచ్ కాసర్ల వెంకట్. కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య, మండల వ్యవసాయ అధికారి బుంగ రాజు, సుంకర అజయ్ కుమార్, సుంకర పిచ్చయ్య, గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్, వ్యవసాయ శాఖఅధికారులు, సంఘ బంధం లీడర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**

పట్టణంలోని రెండో వార్డుకు చెందిన జక్కుల కల్యాణికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 45 వేల రూపాయల విలువగల చెక్కును హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు, రెండో వార్డ్ కౌన్సిలర్ కోడి జ్యోతి ఉపేందర్ యాదవ్ చేతుల మీదుగా అందజేశారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలో ప్రతి పేదవాడికి వైద్యానికి సంబంధించిన సహాయం అందజేయుటలో స్థానిక శాసనసభ్యులు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషి ఎనలేనిదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల అమర్నాథ్ రెడ్డి, రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీకి బాడీ ఫ్రీజర్ వితరణ

**కారేపల్లి, ఏప్రిల్09(జనంసాక్షి) :**

గేటుకారేపల్లి గ్రామపంచాయతీకి జక్కుల కొమరయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారులు మృతదేహాన్ని భద్రపర్చటానికి ఫ్రీజర్ బాక్స్ ను గురువారం వితరణ చేశారు. గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన జక్కుల కొమరయ్య ఇటీవల మృతిచెందగా గురువారం వారి సంస్మకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా జక్కుల కొమరయ్య కుమారులు జక్కుల చేరాలు, కుమార్, కొండలు, బాలరాజు లు ఫ్రీజర్ బాక్స్‌ను కార్యదర్శి కొత్తపల్లి అనూష కు అందజేశారు. కొమరయ్య సంస్మరణ కార్యక్రమానికి సర్పంచ్‌లు పూసం ఎల్లయ్య, ఈసం మోతీరస్వామి, ఉప సర్పంచ్ కందుల శ్రీనివాసరావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పగడాల మంజుల, అడ్డగోడ ఐలయ్య, తోటకూరి శ్రీనివాసరావు, దేగల ఉపేందర్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నం వీరేందర్ లు హాజరై జక్కుల కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# న్యాయవాదుల సంఘం ఎన్నికలలో ఘన విజయం సాధించిన రాంరెడ్డి ప్యానల్

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**



హుజూర్ నగర్ న్యాయవాదుల సంఘానికి గురువారం జరిగిన ఎన్నికలలో 10 పదవులకు గాను 9 పదవులు రాంరెడ్డి వర్గం గెలుచుకొని ఘన విజయం సాధించింది. అధ్యక్షులుగా నారపరాజు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా ఆర్ వి రమణారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా కోలా రమాదేవి, గ్రంథాలయ కార్యదర్శిగా ధూళిపాల శ్రీనివాసరావు, కోశాధికారిగా గొట్టే ప్రశాంత్, కార్యవర్గ సభ్యులుగా చిట్టి పోతుల రమేష్, జక్కుల నవీన్, బుడిగె నరేష్, షేక్ నాగపాష లు రాం రెడ్డి వర్గం నుండి తమ సమీప ప్రత్యర్థులపై విజయం సాధించారు. కాగా ఉపాధ్యక్షులు గా జక్కుల వీరయ్య గెలుపొందాడు. అధ్యక్షులుగా గెలిచిన నారపరాజు శ్రీనివాసరావు ను న్యాయవాదులతో పాటుగా పట్టణ ప్రముఖులు కోర్టు ప్రాంగణంలో పూలమాలలు, శాలువాలు, బొకే లతో ఘనంగా సన్మానించారు.